

పాలపుగు వెంకటేశ్వరరావు

"నన్ను కోర్టులో హాజరు పరిచినప్పుడు నీ కనులు ఆనందంతోనూ, గర్వంతోనూ మెరిసిపోయాయి. నిన్ను నీ పై అధికారి అభినందిస్తూంటే నర నరాల్లో నీ రక్తం వేడెక్కి ఉరకలు వేసి ప్రవహించింది. ముసలితనంలో కూడా నీ మొహంలోని ముడుతలు క్షణంపాటు మాయమైనాయి. నామీద శిక్ష ధృవీకరింపబడుతూంటే నీకు ఆనందంతో కళ్ళు చెమ్మగిల్లాయి. అవును. నాకోసం నువ్వు ఇన్నాళ్ళూ పడిన శ్రమా ఫలించింది. పై అధికారులు నీకు ఇచ్చిన పనిని తెలివిగా నెరవేర్చి నువ్వు వారిని సంతృప్తి పరిచావు.

"నిజమే. ఇది నిజంగా సామాన్య విషయంగాదు. దాదాపు పదేళ్ళపాటు ప్రజలకీ, ప్రభుత్వానికి కంటకప్రాయమైన ఒక దోపిడిగానిని చాకచక్యంగా బంధించి అతనిమీద నేరాలు ఆరోపించి బుజువు చేయించావు. నీ ముప్ఫయి సంవత్సరాల సర్వీసును విశ్వాసపాత్రుడవుగా, సమర్థతతో నెరపినావనుటకు ఉద్యోగ విరమణకాలం దగ్గర పడుతున్న ఈ సమయంలో నువ్వు ఒనర్చిన ఈ సాహస కార్యం నిదర్శనం కాగలదు. దీనికి నిన్ను అభినందిస్తున్నాను."

"స్కాండ్రల్!" విసురుగా కాగితాలని నేలకేసి కొట్టాడు. ఇనస్పెక్టర్ రాజారావు. ఇదేమాటలు ఓ పై అధికారి రాసిఉంటే అతను ఎంతయినా ఆనందించి ఉండేవాడు. కాని తనచేత పట్టుబడి శిక్షించబడిన ఒక దోషినుంచి తనకి అభినందన సందేశమా? అతనికి కోపంతోబాటు ఆశ్చర్యం కూడా కలిగింది. ఇలాంటి సంఘటన తన ముప్ఫయి సంవత్సరాల సర్వీసులో ఎక్కడా వినలేదు. కనలేదు.

నౌకరు తలుపు తోసుకుని లోనికివచ్చాడు కాఫీ "ట్రే"తో. ట్రే స్టూలుమీదపెట్టి పక్కసర్ది దుప్పట్లు మార్చాడు. కిటికీ తెరలు దించి తలుపు మూశాడు. "యాష్ట్రే" తీసుకెళ్ళి శుభ్రం చేసి తీసుకొనివచ్చి తిరిగి యధాస్థానంలో ఉంచాడు. సిగరెట్ 'పాకెట్'లు మరో రెండు తెచ్చి టేబులు

...ద అమర్చాడు. ఇంకా ఏమయినా కావాలేమోనని కాసేపు నిలబడి ఏమీ ఆజ్ఞ లేకపోవటంతో తలుపు మూసి బయటికి వెళ్ళిపోయాడు.

పెద్దపిల్ల 'కనే' రోజులని సుందరమ్మ వెళ్ళి పదిరోజులయింది. ఇంకా రావటానికి ఓ ఇరవై రోజులు పట్టవచ్చు. ఆవిడా పిల్లలూ ఉంటే తోచకపోవడమంటూ ఉండేదిగాదు. తొమ్మిది గంటలదాకా కాలక్షేపంచేసి, భోజనం అయింతరవాత పదిన్నరవరకూ చదువుకుని నిద్రపోయేవాడు. ఈ కేసు కాస్త అయిందనిపించాక వెసులుబాటు కనిపించటంతో తోచకపోవడం అంటూ మొదలయింది.

ఇవాళ ఎందుకో రాజారావు మనసు మామూలుగా లేదు. అంతరాంతరాలలో ఏదో తెలిని ఆందోళన కారుమబ్బులు పట్టుకు రాకముందు దిక్చక్రం మీద చిన్ని మబ్బుతునకలా అల్లలాడుతోంది. సిగరెట్టు వెలిగించి కప్పు కాఫీ కలుపుకుని త్రాగుదామనిపించింది. కాఫీ తాగి, సిగరెట్ పొగ వదులుతూ కాసేపు కూర్చున్నాడు రాజారావు.

సాయంత్రం ఈ ఉత్తరం మీ కివ్వమన్నారంటూ తీసుకొచ్చి ఇచ్చాడు ఆఫీసరుగారి జవాను. ఏమిటనిచూస్తే దానిమీద ఆయన రాశారు. తను ఎవరిని అతి చాకచక్యంతో పట్టుకుని డిపార్టుమెంటుకి పేరు తీసుకొనివచ్చాడో ఆ దోషిని నిన్న ఉరి తీశారుట. అతన్ని ఉరితీయబోయేముందు చివరి కోరిక ఏమిటని అడిగారుట. అతను ఈ ఉత్తరం ఇచ్చి రాజారావుగారికి అందజేయమని కోరేడట. అందువలన దానిని తనయినా చూడకుండా పంపుతున్నానని రాశారు.

నవ్వుకున్నాడు రాజారావు. అధికారికి తనంటే మంచి గురి ఏర్పడుతోందన్నమాట. అతను కొత్తవాడు, ఆలిండియా కాంపిటీషన్సులో సర్వీసుకి సెలక్టు అయినవాడు. తెలుగువాళ్ళలో కూడా సెలక్టవుతున్నారని తెలుసుకుని సంతోషించాడు తను. మంచి తెలివి, చురుకుదనమూ కలిగిన మనిషి వయస్సులో చిన్నవాడయినా, బుద్ధిలో పెద్దవాడు.

అయినా ఆ ముద్దాయి తనకి ఇవ్వమంటూ ఉత్తరం ఆఖరు కోరికగా పంపడమేమిటి? అతని మొహం ఇప్పటికీ గుర్తుంది తనకు. గుండుమొహం. మశూచికపు మచ్చలు. ఒక కన్ను పువ్వేసిపోయింది. అతడు చేసిన పాపాలన్నీ కలిసి మొహంమీద మచ్చలవ్వు ఉంటాయేమో.

అప్పటిదాకా సన్నగా పడుతున్న చినుకులు ఆగిపోయాయి. చలిగా ఉంది. ఈ సమయంలో సుందరీ, పిల్లలూ ఉంటే ఎంత బాగుండును అనుకున్నాడు. కాస్సేపు పచార్లుచేసి తిరిగి కుర్చీలో కూర్చుని నేలమీద విసిరికొట్టబడిన కాగితాలు తీశాడు.

''నాకు వూహ తెలిసి వచ్చేటప్పటికి ఎవరూ తెలియదు. ఏకాకిని. ఈ ప్రపంచంలో నాకు నా అనే వాళ్ళెవరూ లేరు. కాని నా చిన్ననాటి చరిత్ర అస్పష్టమయిన వూహా చిత్రంలా ఇంకా మెదులుతున్నది. నా కనులముందు. అదే మీకు తెలియజేసుకుని మీనుంచి న్యాయాన్ని పొందాలని ఆశిస్తున్నాను.

ఈ విషయాలు చిన్నప్పుడు వాళ్ళనించీ, వీళ్ళనించీ విని చెదరిఉన్న సంఘటనలని వరుసగాపేర్చి మీముందు పెడుతున్నానని జ్ఞాపకం చేసుకుం...


''మా అమ్మ కాలేజీ చదువు చదువుకున్నదట. ఎంత చదువుకున్నా ఆడది ఆడదేగదా! అయితే ఆవిడ సంపన్నుల బిడ్డ. చిన్నప్పట్నించీ గారాబంగా పెరిగింది. తల్లిదండ్రులు చిన్నప్పుడే పోయినా కొండంత అన్నయ్యే అన్నీగాఉంటూ అమ్మని చూసుకున్నాడట. ఆవిడ ... పెరిగి కాలేజీలో ప్రవేశించిందన్నానుగదా! ... తెలివి ఈడు. ప్రపంచం పోకడ సరిగా ...కాని వయస్సు. ఆ రోజులలో ఆ కాలేజీలోనే బి. ఏ. చదువుతూన్న ఒక వయసుకాడిని ప్రేమించిందట. అతడూ ఆమెని ప్రేమించాడట. అయితే యౌవనంలో ఉన్నారేమో ప్రేమించడానికీ, కామించడానికీ తేడా లేదనుకుని కామించుకుంటూ ప్రేమించుకున్నారుట రహస్యంగా. అయితే దాని పరిణామమేమిటో నేను మా అమ్మ కడుపులో పడినప్పుడుగాని తెలియలేదట వాళ్ళిద్దరికీ......'' ఈలా అని ఒకసారి నేను బజార్లో ఆడుకుంటూండగా సంస్కారవంతుడుగా పేరుమోసిన ఒక పెద్ద మనిషి, ధర్మావలంబకుడనని చెప్పుకుంటున్న మరో మనిషితో చెబుతున్నాడు చూపించి. ఆ మాటల అర్థం నాకు అప్పట్లో తెలియలేదు.

తరువాత ఎలాగో ఈ సంగతి తెలిసిన మామయ్య అమ్మని నిగ్గదీసి అడిగితే నిజమేనని కన్నీరు కారుస్తూ ఉండిపోయిందిట. చేతులు కాల్చుకుని, ఆకులు పట్టుకున్నా ఫలితంలేక ఏ ఆడదైనా చెయ్యగలిగింది అంతేగా(ట) అయితే మా మామయ్య కొంచెం వదలేదు. వాళ్ళ వూరువెళ్ళి విచారించాడట. ఆయనకి అదివరకే వివాహం అయిందనీ, భార్య వ్యక్తురాలు కాలేదని ఇంకా కాపురానికి పంపలేదని తెలిసిందట. ఏమోసపడంగా ఆమె బ్రతుకును బలి కిచ్చాసని ఆశతో వచ్చిన మామయ్య నిరాశతో నెత్తిన 'పర్సనో' వేసుకుని వచ్చాడుట! మా బంగారం మంచిదిగాదు. అయినా ఇదేమిటని అతన్ని (మా నాన్నని) ఇంటికి పిలిపించి నిలదీసి అడిగితే నిరుత్తరుడై దిక్కుమొహం వేశాడట. మా అమ్మ కన్నీరు మున్నీరుగా ఏడుస్తూంటే పాదాక్షి ఆడదిక్కులేక సతమతమయ్యేవాడుట మామయ్య. తరవాత నేను కడుపులో ఉండగానే మామయ్య భార్య కాపురానికి వచ్చిందట. అప్పట్నించీ మా నాన్న మళ్ళీ ఆ ఊళ్ళో కనబడలేదట ఎవరికీ. అంతకంటె ఏమిచెయ్యగలడు పాతకాని వాడు.

ప్రపంచంలో ఆడ బ్రతుకు 'ఆడబ్రతుకు' గా తయారవటానికి ఆడదే కారణముట! (కాదా?) తన సొంత చెల్లెలు కాలుజారి తప్పు చేసినా కడుపులో పెట్టుకునే సాటి క్షమ, దయ మామయ్యలో ఉన్నాయి. అయితే ఇరుగమ్మా పొరుగమ్మా, సీతమ్మా, చంద్రమ్మా చేరి అమ్మ కనబడితేచాలు మూతి ముక్కు విరుచుకుని, కాకుల్లా కాలక్షేపం చేసేవాడట. నీతి నియమాల విషయంలో పలుకుబడి హోదా పనికి రావు కదా!

ఈ బాధ భరించలేక, అమ్మ కుమిలి కుమిలి ఏడ్చేదిట. తరువాత ఒక నెల్లాళ్ళకి 'నాకీ అమ్మ వద్దు మొర్రో' అని ఏడుస్తూ ఎవరికీ అవసరం లేని నేనువూడి పడ్డానుట ఈ ప్రపంచంలోకి. ఎప్పుడూ పుండుతో బాధపడుతోంటే దాన్ని ముక్కుతో పొడిచి ఆనందించడం కాకుల సరదా. అలాటిది ఈ లోకం. ఇట్లా కాకుల మధ్య ఓ సంవత్సరం పెరిగాను నేనూ ఓ కాకినై.

ఈ లోకుల బాధ రోజూ మరీ ఎక్కువై పౌరుషంతో భరించలేక అమ్మ, మామయ్యతో కూడా చెప్పకుండా ఓ నాటి తెల్లవారు ఝామున మా నాన్నగారి వూరికి రైలెక్కిందట. వెంట ఎవరూ లేకుండా, కొండంత ఆశతో, కనీసం భర్త ఇంట్లో పని మనిషిగా అయినా కాలం గడుపుదామని. అప్పటికే ఆయన ఓ ఉద్యోగం చూసుకుని, భార్యతో సహా మరో ప్రాంతానికి వెళ్ళి పోయాడుట. అక్కడ పేరు చెప్పటానికి, పని తనతోడయినా ఉండటానికి వాళ్ళ నాలా సమాచారమూ ఇచ్చే వాళ్ళే లేరు. ఇట్లా ఆ తని బాధ్యత నెత్తిక వేసే జనులు. ఇట్లా తను పాపాలనుకున్నవాళ్ళు దూరముకాగా, తను పావాభనే వాళ్ళ దగ్గరకి వెళ్ళటానికి మొహం చెల్లక తెలి తంటో తెంపోసాని ధైర్యంచేసి నన్ను తీసుకుని వెళ్ళి




"ముందు బయటికొచ్చి టికట్టివ్వవయ్యా!..." తొందరగా బస్సెక్కాలి!

ప్రయత్నాన్ని భగ్నం చేసిన వారు, ఒకే నోట పిచ్చి మోపగింపబడిన "శారదమ్మ" అన్నగారు. వయస్సు తెచ్చిన మార్పుల వలన మీరు పోల్చుకోలేక పోయారు గాని ఆయన మిమ్మల్ని పోల్చుకున్నారు. అయితే మిమ్మల్ని తిరిగి కలుసుకోవడం ఆ అన్నా చెల్లెళ్ళకి ఇష్టం లేదు. ఇక పోతే శారదమ్మగారి అబ్బాయి నాకు స్నేహితుడు. ఒక నాడు మాటల సందర్భంలో నాకు ఈ ఫోటో చూపించడం వలన, మిమ్మల్ని పోల్చుకో గలిగాను అయితే ఈ నాటకంలో వాళ్ళకి ఏమీ సంబంధం లేదు. నేనే రమ్మన్నాను.వాళ్ళని,

## నేరము శిక్ష

మిమ్మల్ని చూపిద్దామని. ఇందులో కాస్త చొరవ తీసుకున్నాము నేను.

ఇక అసలు కథ ఏమిటంటే...."శారదా" అంటూ నాలుగడుగులు 'విజిటర్స్‌రూమ్' వయిపు పడవ సాగాడు రాజారావు అప్పటికే.

ఆఫీసరు గర్జించాడు. "సి.ఐ. సం. 1 నువ్వు ఆఫీసులో ఉన్న సంగతి మరిచి పోతున్నావు. స్టాప్.."

యంత్రంలాగా సావధానంగా నిలబడ్డాడు రాజారావు నిరుత్తరుడై.

"పూర్తిగా అసలు కథ వినండి. అందులో రాయబడింది కల్పనా కథ మాత్రమే. నిజంగా జరిగినది ఏమంటే ఆమె తిరిగి అన్న గారి వద్దకు వెళ్ళి బిడ్డను చూసుకుంటూ బిడ్డలోనే పతిని చూసుకుంటూ ఆదిశేషుడు వంటి అన్న ఉండగా కాకులవంటి లోకులు దరిచేరటానికి సాహసించలేదు. జాన్సేళ్ళూ బిడ్డని చూసుకుంటూ పూర్ణిశలా విరహాన్ని దుఃఖాన్ని భరించి ఉంది. నిన్ను శపించలేదు. పోతే ఉదయం ఉరి తీయబడినాడన్న నేరస్థుడు నీ కొడుకు కాడు. అతనికీ నీ ఈ కథకీ సంబంధం లేదు. అసలు అతన్ని ఉరి తీయలేదు. యావజ్జీవ కారాగార శిక్షగా మార్చారు.

"థాంక్యూ సార్!" సెల్యూట్ కొట్టాడు రాజారావు.

ఈ లోగా బయటి వాళ్ళిద్దరూ కారెక్కారు. రాజారావు గబగబా కారువద్దకు పరుగు తీశాడు. నోరు పెగల లేదు. లోపల శారద దుఃఖ మూర్తి యై కూర్చుని ఉన్నది. ఆమె అన్నగారు ముఖం తిప్పుకుని కూర్చున్నారు. కారు స్టార్టు చెయ్యడానికి ఆత్రుత పడుతున్నాడాయన. రాజారావు మెదడు స్తంభించి పోయింది. ఏదో చెబుదామని చెప్పలేక అలాగే నిలబడి ఆమె మొహం లోకి చూస్తూ ఉండి పోయాడు. ఆ కాస్సేపు నిశ్శబ్దం తాండవించింది. కారు స్టార్టు అయింది. రాజారావు కళ్ళ వెంబడి కన్నీరు ధారాపాతంగా కురిసింది. "శారదా! నా కింత శిక్షా!" అని అరిచాడు పిచ్చిగా. "నేరం చేసినప్పుడు శిక్ష అనుభవించక తప్పదు." ఆయన అరిచాడు కారులోంచి. కారు బయలు దేరింది. లోపల్నుంచి వెక్కిళ్ళు వినిపించాయి అతని గుండెల్ని పిండుతూ.

కళ్ళు తిరిగి పడిపోతూంటే శివం పరుగెత్తుకు వచ్చి రాజారావుని పట్టుకున్నాడు.

అప్పటికి ఆఫీసరూ వచ్చి సాయం చేశాడు. ఇద్దరూ కలిసి ఒక కప్పు కాఫీ పట్టించారు అతనికి.

"అయితే సార్! మీరు రేపు వెళ్ళి పోవడం ఖాయమేనా?" అడిగాడు శివం కుతూహలంగా. అప్పుడింక అంతా నిశ్చయమై పోయింది. ఇప్పుడు చేసేదేమీ లేదు." అని నవ్వాడు ఆఫీసరు. కారు స్టార్టు చేసుకుని ఆఫీసరుగారు వెళ్ళిపోయారు. శివం, రాజారావుని ఇంటికి చేర్చాడు.

మర్నాడు ఆఫీసరుగారు ఛార్జి అప్పగించి వెళ్ళి పోయారు. రాజారావు ఇంట్లోనుంచి కదలలేదు. ఆలోచిస్తూ పిచ్చిగా ఉండి పోయాడు సెలవు పెట్టి.

గత రాత్రినుంచి నీరసంగా ఉన్న రాజారావులో సన్న సన్నగా ఉద్భవించి పెరిగి బలవత్తరమవు తూంది ఒక కోరిక. ఆఫీసరుగార్నడగటానికి సిగ్గు వేసింది. అతను బాగా నీరసించి పోయాడు అతని ప్రాణం గిలగిలలాడుతోంది. దేన్నో తెలుసుకోవటానికి. శివం వచ్చాడు చూసి పోవడానికి.

మాటలు మింగుతూ అడిగాడు శివాన్ని. "మరి ...మావాడు...?" అంతకన్నా వివరంగా అడగటానికి సిగ్గేసింది. పకాలున నవ్వాడు శివం. "అయితే నువ్వు పోల్చుకోలా? ఇది వరకు శారదమ్మని చూడక పూర్వం తెలియలేదు గాని, ఇప్పుడు చూస్తే, ఆవిడగారి పోలికలు, మన ఆఫీసరు..." అంతే అంత వరకు మాత్రమే విన్నాడు రాజారావు. పై దిక విన లేక పోయాడు.

★




# ఉత్తమ చికిత్స

ఏ కారణముల చేతనైనా ధాతునష్టం చెంది, దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే 15 నయా పైసల స్టాంపుతో సంప్రదించండి :

డా. ఎ. పూర్ణచంద్ర రావు, N.D.F.N.F-U. (Ceylon)

సెక్సు స్పెషలిస్టు,


నాగేశ్వరరావు పంతులు రోడ్, పూర్ణాపిక్చర్సువద్ద, గాంధీనగరం, విజయవాడ-3

# అశోకా రాయల్ టాల్కం పౌడరు మరియు అశోకా స్నో

అపూర్వ సౌందర్య సాధనములు

విజయా కెమికల్సు

మద్రాసు-7






# పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నది, మీ సరియైన వర్ణన. గురించిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపై మీకు ఇష్టమైన ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ నిమిషములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిష శాస్త్రముల రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ ఆగామి 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్పు, వ్యవహారములలో విజయము కలుగునో, ఉద్యోగ విషయంలో మార్పు, పెద్దలు, సోదర్యులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధివిక్షేపములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభం మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు:1.25న.పై. లకు మా తనువు వి. పి.గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం దుష్ట గ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపై పంపబడును. మేము పంపిన భోగ్యముల మీకు తృప్తిగ లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. ఇప్పుడే హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

PT DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P. B. 86 JULLUNDUR CITY.